క్లుప్తంగా

2న ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు

హుజూర్‌నగర్ : రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2న హుజూర్‌నగర్ సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, మండల న్యాయసేవ అధికార సంస్థ సభ్య న్యాయవాదులు పాల్గొని జైలులో ఉన్న ఖైదీలకు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. ఈ కా ర్యక్రమానికి న్యాయవాదులు, మండల న్యా య సేవా సంస్థ సభ్య న్యాయవాదులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు బడుగులకు సన్మానం



సైదులును సన్మానిస్తున్న గ్రామస్తులు

కోదాడరూరల్ : ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, విద్యార్థుల జీవితాలను ఉన్నత శిఖరాలకు చేర్చేవారని పలువురు నాయకులు అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న బడుగుల సైదులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా శనివారం గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాముల మస్తాన్, హెచ్ఎంలు హనుమంతరావు, భాస్కర్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్ మేళ్లచెర్వు లక్ష్మయ్య, ఉపాధ్యాయుడు వీరబాబు, మాజీ సర్పంచ్‌లు కొప్పుల శ్రీనివాసరెడ్డి, బెల్లంకొండ బ్రహ్మం, నాయకులు సుభాష్‌రెడ్డి, కోటిరెడ్డి, భాస్కర్, సాగర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అన్నెం అంజిరెడ్డి, మోహన్‌రెడ్డి, శంభురాణి, అమీను, మైసయ్య తదితరులు ఉన్నారు.

అగ్నివీర్‌కు ఎంపికైన చిలువేరు విజయ్



చిలువేరు విజయ్

మునగాల : మండలంలోని నేలమర్రి గ్రామంలో చిలివేరు కొరివి -ఎల్లమ్మ దంపతుల రెండవ కుమారుడు విజయ్ ఆర్మీలోని అగ్నివీర్‌కు ఎంపికయ్యాడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన విజయ్ స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2018–19లో పదవ తరగతి, కోదాడలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. డిగ్రీలో చేరి మధ్యలోనే మానివేసి ఆర్మీలో ఎంపిక కావడమే లక్ష్యంగా పట్టుదలతో కృషిచేశాడు. దీంతో ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన ఆర్మీ ఎంపికలో విజయ్ అగ్నివీర్‌కు ఎంపికయ్యాడు. తన చిరకాల వాంఛ నేరవేరడంతో విజయ్ ఆనందానికి అవదుల్లేవు. తమ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థి ఆర్మీకి ఎంపికకావడం తమకు గర్వకారణంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయలు తెలిపారు.

తొలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి



మాట్లాడుతున్న తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు ముత్తినేని వెంకటేశ్వరరావు

హుజూర్‌నగర్ : తెలంగాణ తొలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని ఉద్యమకారుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ముత్తినేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలిదశ ఉద్యమకారులను గుర్తించి వారికి నెలకు రూ.10 వేల పింఛన్, ఉచిత బస్సుపాస్, హెల్త్ కార్డు, ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. అక్టోబర్ 3న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద చేయబోయే ఉద్యమకారుల మహాధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్.నర్సయ్య, ఎ.వెంకటేశ్వర్లు, కె.సీతారాంరెడ్డి, పి.కోటిరెడ్డి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, శేషగిరి, మోహనరావు, గౌరి శంకర్, భాగ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానాతో మెరుగైన వైద్యసేవలు

మఠంపల్లి : పల్లె దవాఖానాలతో మెరుగైన వైద్య సేవలు అందుతాయని సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు అన్నారు. శనివారం మండలంలోని యాతవాకిళ్లలో పల్లె దవాఖానాకు స్లాబు వేసే పనులలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మచ్చ వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లావుల నాగయ్యయాదవ్, లింగరాజు, నాగయ్య, వెంకన్న, రమణసైదులు, ప్రకాష్, కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : పాలకమండలితో ప్రమాణస్వీకారం చేయిస్తున్న రమేష్, ఎమ్మెల్యే సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, న్యాక్ ఏడీ రమేష్

హుజూర్‌నగర్ : రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో పురాతన ఆలయాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. శివాలయ అభివృద్ధికి పాలక మండలి కృషి చేయాలని చెప్పారు. తొలుత ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం దేవదాయ శాఖ జిల్లా పరిశీలకుడు రమేష్ సమక్షంలో ధర్మకర్తల మండలి చైర్మన్‌గా బెల్లంకొండ సోమలింగం (అమర్‌గౌడ్), సభ్యులుగా శ్రీనివాసాచారి, పుష్పవతి, బొప్పని రాజు, శీలం సైదులు, ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా రవిశర్మలతో ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనారవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, కోటా సూర్యప్రకాష్‌రావు, అట్లూరి హరిబాబు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, పుర ప్రముఖులు, ఈఓ కొండారెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, సీతా, భక్తులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

హుజూర్‌నగర్ : రాష్ట్రంలో మహిళల అభ్యున్నతే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న 50 మంది మహిళలకు శనివారం కుట్టు మిషన్లు, ధృవపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాక్ ఏడీ రమేష్, కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బూరుగడ్డ సర్పంచ్ సలీమా, ట్రైనర్లు కృష్ణవేణి, సుదర్శన్ పాల్గొన్నారు.

కొత్తదనం నేర్పించడమే ఫొటో ఎక్స్‌పో

హుజూర్‌నగర్ : ఫొటోగ్రఫీలో కొత్తదనం నేర్పించడమే ఫొటోఎక్స్‌పో ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో అక్టోబర్ 6 నుంచి 8 వరకు జరిగే ఫొటోఎక్స్‌పో పోస్టర్‌ను శనివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో అవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లాలు, యాదగిరి, లక్ష్మి, కృష్ణ, నగేష్, హరికృష్ణ, శ్రీకాంత్, వీరేష్, రవి, రంజిత్, సందీప్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లోని 13వ వార్డు, అంబేద్కర్ కాలనీకి చెందిన పలువురు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు చంద్రమౌళి, ఎం .కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

డైనింగ్ హాల్ నిర్మాణానికి సహకారం

మట్టపల్లిలోని సేవాలాల్ అన్నదాన సత్రంలో డైనింగ్ హాల్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. నియోజకవర్గ గిరిజన ముఖ్య నాయకులు కొండనాయక్, జగన్ నాయక్, నగేష్ రాథోడ్, వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, కోట, తులసిరాం, బాలు, పాండు పాల్గొన్నారు.

ఆలయానికి బియ్యం అందజేత

కోదాడ మండలం యర్రవరం బాల ఉగ్ర నరసింహ స్వామి ఆలయంలో అన్నదానానికి కౌన్సిలర్ కుంట ఉపేంద్ర సైదులు విరాళంగా పంపే 10 క్వింటాళ్ల బియ్యం ఆటోను ఎమ్మెల్యే సైదిరెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు.

గన్నా సర్వయ్య ఆశయాలు సాధించాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



చిలుకూరు : రామాపురంలో గన్నా సర్వయ్య విగ్రహం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



మోతె : రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : మాజీ సర్పంచ్ దివంగత గన్నా సర్వయ్య ఆశయాలను సాధించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని రామాపురం గ్రామంలో దివంగత నేత గన్నా సర్వయ్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సర్వయ్య పేరుతో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ఆయన పేరును చిరస్మరణీయంగా ఉంచాల్సిన బాధ్యత ఆయన కుటుంబ సభ్యులపై ఉందన్నారు. సర్వయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అనంతరం సర్వయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, కోదాడ ఎంపీపీ చింతా కవితారెడ్డి, సర్పంచ్ పాయిలీ రమేష్, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీలు గన్నా చంద్రశేఖర్, భట్టు శివాజీనాయక్, సర్వయ్య సతీమణి, సొసైటీ వైస్ చైర్మన్ గన్నా పద్మావతి, కుటుంబసభ్యులు గన్నా శ్యామ్, గన్నా అశోక్, పాయిలీ కోటేశ్వరరావు, సుంకర సూరయ్య, వెంకటనారాయణ, సుంకర అజయ్‌కుమార్, కట్టెకోల వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గోదామును ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని ఆచార్యులగూడెంలో బేతవోలు పీఏసీఎస్ నుంచి రూ.33 లక్షలతో నిర్మించిన గోదాములను శనివారం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్, వైస్ చైర్మన్ బాషం సైదులు, అక్కినపల్లి జానకీరామాచారి, సర్పంచ్‌లు వట్టికూటి చంద్రకళనాగయ్య, నలబోలు సుజాత శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, కొండలు, ప్రజాప్రతినిధులు, సొసైటీ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తండాల రోడ్లకు మహర్దశ

మోతె : సీఎం కేసీఆర్ హయాంలో గిరిజన తండాల రోడ్లకు మహర్దశ వచ్చిందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం నుంచి రంగాపురంతండాకు 2.10 కోట్ల నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కీసర లక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టపల్లిలో నృసింహుడి నిత్య కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి: మట్టపల్లి నృసింహుడి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్య కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, నిత్యహోమం, శ్రీమూలవిరాట్‌కి పంచామృతాభిషేకం నిర్వహించారు.అనంతరం అష్టోత్తర సమస్రనామార్చనలు, నూతన పట్టు వస్త్రాలంకరణతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం చేపట్టారు. కల్యాణతంతులో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కాగా శుక్రవారం రాత్రికే క్షేత్రానికి చేరుకున్న రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు తెల్లవారుజాముననే కృష్ణానదిలో పుణ్యస్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయకమిటీ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్ అర్చకులు, కృష్ణమా చార్యులు, 'పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, బ్రహ్మాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు పాల్గొన్నారు.

రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలి

మఠంపల్లి : ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని కోరుతూ శనివారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ మంగకు వినతిపత్రం ఇచ్చారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పాండునాయక్, మండల కార్యదర్శి బాలునాయక్ మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నాటికే రైతులకు రుణమాఫీ వర్తింపజేస్తామని చెప్పి నేటికీ బ్యాంకుల్లో సుమారు 500 మంది రైతులకు రుణమాఫీ అమలు చేయలేదన్నారు. నాయకులు రాము, లక్ష్మీరాం, రస్మి యా, సోమ్లా, శ్రీను, కేస్యా, రాము పాల్గొన్నారు.

ఆర్ఎంపీపై కేసు



పద్మ మృతదేహం

హుజూర్‌నగర్ : మహిళ మృతికి కారణమయ్యాడనే అభియోగం మేరకు ఓ ఆర్ఎంపీపై శనివారం హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. హుజూర్‌నగర్‌కు చెందిన దేనమకొండ నాగరాజు భార్య పద్మ (40) వారం రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతోంది. స్థానిక ఆర్ఎంపీ తంగెళ్లపల్లి రమేష్ వద్ద చికిత్స చేయించుకుంటోంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం పద్మకు ఫిట్స్ రావడంతో కుటుంబ సభ్యులు పట్టణంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమించిందని చెప్పడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మరణించిందని అక్కడి డాక్టర్‌లు తెలిపారు. దీంతో ఆర్ఎంపీ రమేష్ ఎక్కువ డోస్ ఇవ్వడం వలనే తన తల్లి చనిపోయిందని మృతురాలి కుమారుడు నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరికృష్ణ తెలిపారు.

టీఆర్‌వీకేఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రమేష్‌బాబు



నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్

హుజూర్‌నగర్‌రూరల్ : టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా హుజూర్‌నగర్ మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన పోతురాజు రమేష్‌బాబును నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జాన్సన్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రమేష్‌బాబును రాష్ట్ర కమిటీలోకి తీసుకుని నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరు ప్రకాష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్, ట్రాన్స్‌కో అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, కార్యదర్శి రాములు, ఎస్‌పీడీసీఎల్ అధ్యక్షుడు, ఎంపీ యూసుఫ్, కార్యదర్శి కరెంట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'మధ్యాహ్న' కార్మికుల నిరవధిక సమ్మె



నడిగూడెం : నిరసన వ్యక్తం చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు



కోదాడ : ఎంఈఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులు

మునగాల : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యకాలంలో మధ్యాహ్న భోజన కార్మికుల పోరాట ఫలితంగా గౌరవ వేతనం రూ.రెండు వేలకు పెంచారని, కానీ పెంచిన వేతనం నేటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ధనమ్మ, మంగమ్మ, కార్మికులు కె.సరోజన, నాగమ్మ, లింగమ్మ, బొందమ్మ, సరోజన, నరసమ్మ, కె.ప్రమీల, ధనలక్ష్మి, బి.సరోజని, మనీ .డి.లక్ష్మి, అరుణ, ఖాజాబీ పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

హుజూర్‌నగర్ : మధ్యాహ్న భోజన ఏజన్సీ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని వ్యకాస, సీఐటీయూ నాయకులు ఎన్.పాండు, శీలం శ్రీను కోరారు. శనివారం హుజూర్‌నగర్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెను వారు ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం రూ.3వేలు చేస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లె వెంకటరెడ్డి, డి.బ్రహ్మం, హుస్సేన్, మురళి, వెంకటరెడ్డి మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి

మఠంపల్లి : ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నంబర్ 8 ప్రకారం మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు కనీస వేతనాలివ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్‌రసమియా కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో మండల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రమల్ల శాంతాకుమారి, ధనమ్మ, కొమ్ము పద్మ, గోవిందమ్మ, లచ్చీరాం, పుష్ప, నీలా, ఆదిలక్ష్మి, నాగమణి, పద్మ, సల్మా, జానీబేగం, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మేళ్లచెరువు : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం మూడవరోజు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో దానయ్య, ప్రమీల, సైదమ్మ, నాగేంద్రమ్మ, భూలక్ష్మి, అచ్యుతరావు, పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేసేవరకు సమ్మె

కోదాడ : కనీస వేతనం అమలు చేసేవరకు సమ్మెను విరమించేది లేదని మధ్యాహ్న భోజన కార్మికులు స్పష్టం చేశారు. శనివారం కోదాడ ఎంఈఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెలో వారు మాట్లాడారు. వేతనాన్ని రెండు వేలు పెంచుతామని సీఎం కేసీఆర్ ప్రకటించి 8 నెలలు పూర్తి కావచ్చినా అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ముత్యాలు, వెంకటనారాయణ, మేకల శ్రీనివాసరావు, అన్నపూర్ణమ్మ, తిరుపతమ్మ, నారాయణమ్మ, ధనలక్ష్మి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

నడిగూడెం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న నిర్వాహకుల బిల్లులు వెంటనే మంజూరు చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ఐదు నెలలుగా బిల్లులు మంజూరు చేయకపోవడంతో నిర్వాహకులు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెడుతున్నారన్నారు. సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సీనియర్ నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ఉమ తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్ష చూపితే చర్యలు తప్పవు



నడిగూడెం : మాట్లాడుతున్న ఎంపీపీ లింగారెడ్డి

నడిగూడెం : దళితుల పట్ల కుల వివక్ష చూపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ ఎర్ర లింగారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వల్లాపురం ఎస్సీ కాలనీలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య, ఆర్ఐ.కొండపల్లి గోపాలకృష్ణ, ఏపీఎం రామలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అనిల్, నూకపంగు ఈదయ్య, ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

హుజూర్‌నగర్ : పట్టణంలోని 11వ వార్డులో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, కౌన్సిలర్ కస్తాల శ్రావణ్, ఏఎస్ఐ బలరామిరెడ్డి, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తపాలా శాఖ ఆధ్వర్యంలో మట్టి సేకరణ



మేళ్లచెరువు : జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు

అనంతగిరి : మండల పరిధిలోని గోండ్రియాలలో తపాలా శాఖ ఆధ్వర్యంలో మేర మిట్టి.. మేరా దేశ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరా దేశ్ మిట్టికా నమన్ వీరోంకా వందన్ అమృత కలశ యాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధుడు వంకాయలపాటి నారాయణ సతీమణి నాగమ్మ ఇంటి నుంచి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్‌స్పెక్టర్ సందీప్, కోటయ్య, మతిన్, సర్పంచ్ లీలావతి, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శ్రీనివాసరావు, విద్యార్థులు, తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి

మేళ్లచెరువు : మండలంలోని కందిబండ పరిధిలో గల కస్తూర్బా గిరిజన బాలికల విద్యాలయంలో శనివారం మేరీ మాటీ– మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. ప్రతిఒక్కరూ దేశ ప్రగతి, సమగ్రతకు పాటు పడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కాగా విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. స్పెషల్ ఆఫీసర్ హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫొటో ఎక్స్‌పోతో ఆధునిక టెక్నాలజీపై అవగాహన

కోదాడరూరల్ : ఫొటో ఎక్స్‌పో వంటి కార్యక్రమాలతో ఫొటోగ్రఫీలో వస్తున్న ఆధునిక టెక్నాలజీని తెలుసుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని ఫొటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కూకుంట్ల లాలు అన్నారు. అక్టోబర్ 6న హైదరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఫొటోఎక్స్‌పో పోస్టర్‌ను శనివారం కోదాడ పట్టణంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఫొటోగ్రాఫర్‌లు ఐక్యంగా ఉండి ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ సమస్యలను పరిష్కరించుకుందామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగరి యాదగిరి, కోదాడ అధ్యక్షుడు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, అమర్‌నాథ్ శ్రీను, కోటేశ్వరరావు, వర్మ, హమద్, రమేష్, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

లక్ష్య సాధనకు కష్టపడాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు లక్ష్యం ఎంచుకుని దానిని సాధించడానికి కష్టపడాలని ప్రియదర్శిని విద్యాసంస్థల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని కళాశాలలో విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు ఎం.రవీందర్, సీహెచ్.బాలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగిల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్‌నగర్ : పట్టణంలోని రామస్వామి గుట్ట లేఅవుట్ వద్ద గల వెయ్యి సింగిల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరకాస్తు చేసుకోవాలని తహసీల్దార్ నాగార్జునరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వారు తమ దరఖాస్తులను అక్టోబర్ 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు.

రైతులకు సేవలందించడమే సహకార సంఘాల లక్ష్యం

నేరేడుచర్ల : రైతులకు న్యాయమైన సేవలు అందించడమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లక్ష్యమని పెంచికల్‌దిన్న సహకార సంఘం చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్ అన్నారు. శనివారం మండలంలోని పెంచికల్‌దిన్న సహకార సంఘంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సహకార సంఘాలను బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. పెంచికల్‌దిన్న ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు ఇప్పటివరకు రూ.15 లక్షల స్వల్పకాలిక రుణాలు అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం వైస్ చైర్మన్ సోమగాని మురళి, డైరెక్టర్ లలిత, హరిష్, శ్రీధర్, ఉపసర్పంచ్ వెంకటి, రైతులు మురళి, తాళ్లూరి శ్రీనివాస్, పెద్ద నర్సయ్య, చిన్న సోములు తదితరులు ఉన్నారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలు

అనంతగిరి : రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం రాజుపేట గ్రామానికి చెందిన నాసినెల్లి వెంకన్న కోదాడ నుంచి రాజుపేటకు వెళ్తున్నాడు. అదే సమయంలో కోదాడకు చెందిన గాదరి ప్రశాంత్ పనినిమిత్తం సిరిపురం గ్రామానికి వచ్చి తిరిగి కోదాడకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో అమీనాబాద్ గ్రామ శివారులో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గాదరి ప్రశాంత్ కుడికాలు విరిగిపోయింది. కాగా నాసిపెల్లి వెంకన్న తలకు, చేతులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో అనంతగిరి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్స్‌లో క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బీఆర్ఎస్ ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలి

మునగాల: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో బీఆర్ఎస్ పార్టీ ఏకపక్ష నిర్ణయాలను మానుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బుర్రి శ్రీరాములు కోరారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మండల కమిటీ సభ్యుడు షేక్ సైదా అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితబంధు, గృహలక్ష్మి పథకాలు బీసీ, మైనార్టీలకు రూ.లక్ష ఆర్థికసాయాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికలో గ్రామసభలు నిర్వహించకుండా అధికార పార్టీ నాయకుల జోక్యంతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యుడు జి.వెంకటరెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం, జె.విజయలక్ష్మి, వి.వెంకన్న, టి.సతీష్, ఎం.గోపయ్య, బి.ఉపేందర్, అనంతు గుర్వయ్య, నాగయ్య, ఏ.రామకృష్ణారెడ్డి, బి.కృష్ణారెడ్డి, ఆర్.రమేష్ పాల్గొన్నారు.

ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

గరిడేపల్లి : యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ఆరోపించారు. శనివారం మండలంలోని గానుగుబండలో జరిగిన ఏఐవైఎఫ్ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. అనంతరం ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పంగ సైదులు, మెండె లింగరాజుతో పాటు మరో 15 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా ఎస్‌కె హలీం ఎన్నికయ్యారు. మహాసభలో సీపీఐ నాయకులు కడియాల అప్పయ్య, బుడిగెబోయిన నారీ, గోపి, పవన్, నరేష్, లింగం, నవీన్, మధు, నితిన్, ఖాసీంసాహెబ్, పృథ్వీ, లింగరాజు, శ్రీను, సోమయ్య, నాగేంద్రబాబు, నవీన్, రహీం, సతీష్ తదితరులు ఉన్నారు.

370 మంది రైతులకు రుణమాఫీ

నడిగూడెం : నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని 370 మంది రైతులకు రుణమాఫీ జరిగినట్లు ఆ సంఘం చైర్మన్ పుట్టా రమేష్ శనివారం విలేకరులకు తెలిపారు. రూ.1.80 కోట్లు రైతుల ఖాతాలో జమ అయినట్లు ఆయన తెలిపారు. సంఘంలోని అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుందన్నారు.

సాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : సాగర్ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని విన్నపం ఒక పోరాటం అధ్యక్షురాలు చీకూరి లీలావతి కోరారు. శనివారం మండల పరిధిలోని గోపాలపురంలో పంట పొలాలను రైతులతో కలిసి ఆమె పరిశీలించి మాట్లాడారు. ఆమె వెంట పలువురు రైతులు ఉన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ షేక్ సలీమా

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో శ్రీవేణుగోపాల యూత్ సీనియర్, జూనియర్ కబడ్డీ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి శోభాయాత్రను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ సలీమారంజాన్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో షేక్ అలీపాషా, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.